# ఇండియన్ పాలిటీ

## ప్రధానమంత్రి, మంత్రిమండలి

**1.** ప్రధానమంత్రి పదవి ఏ దేశంలో పుట్టింది?

ఎ) అమెరికా బి) ఇంగ్లండ్ సి) ఆస్ట్రేలియా డి) కెనడా

**2.** లోక్‌సభ రద్దయిన కాలంలో రాష్ట్రపతి ఏ విధంగా వ్యవహరిస్తారు?

ఎ) ప్రధానమంత్రి సలహా ప్రకారం బి) రాష్ట్రపతి విచక్షణాధికారం ప్రకారం

సి) కేబినెట్ సెక్రటరీ సలహా ప్రకారం డి) లోక్‌సభ స్పీకర్ సలహా ప్రకారం

**3.** ప్రధానమంత్రిని 'ఎన్నికైన చక్రవర్తిగా' (Elected Monarch) వర్ణించిన రాజనీతివేత్త ఎవరు?

ఎ) బిలాఫ్ట్ బి) రామ్ సేమ్యూర్ సి) లార్డ్ మోర్లే డి) హింటస్

**4.** తాత్కాలిక ప్రధాని లేదా (Acting Prime Minister) గురించి తెలిపే రాజ్యాంగ నిబంధన ఏది?

ఎ) 74(3) బి) 74(2) సి) 75(2) డి) ఏదీకాదు

**5.** విదేశీ పర్యటనలో మరణించిన భారత ప్రధాని ఎవరు?

ఎ) జవహర్‌లాల్ నెహ్రూ బి) లాల్‌బహదూర్‌శాస్త్రి

సి) రాజీవ్ గాంధీ డి) ఇందిరా గాంధీ

**6.** కిందివాటిలో భారత ప్రధానమంత్రికి సంబంధించి సరైంది ఏది?

ఎ) ప్రధానమంత్రిగా నియమితుడైన తర్వాత పార్లమెంటు ఉభయసభల విశ్వాసం పొందాలి.

బి) రాజ్యసభ సభ్యుడైతే రాజ్యసభ విశ్వాసం పొందాలి.

సి) ఏ సభలోనూ సభ్యుడు కాకపోతే లోక్‌సభకు ఎన్నిక కావాల్సి ఉంటుంది.

డి) ఏ సభ సభ్యుడైనా, కాకపోయినా రాష్ట్రపతి సూచించిన గడువు లోపల లోక్‌సభ విశ్వాసం పొందాల్సి ఉంటుంది.

**7.** మంత్రిమండలిలో మూడు రకాల మంత్రులు ఉండాలని సూచించిన కమిటీ ఏది?

ఎ) గోపాలస్వామి అయ్యంగార్ కమిటీ బి) నెహ్రూ కమిటీ

సి) కృష్ణమాచారి కమిటీ డి) సంతానం కమిటీ

**8.** మంత్రిమండలి లోక్‌సభకు సమష్టిగా బాధ్యత వహిస్తుందని తెలిపే రాజ్యాంగ నిబంధన ఏది?

ఎ) 75(3) బి) 75(2) సి) 75(1) డి) 75(4)

**9.** ఒక మంత్రి వరుసగా 6 నెలల కాలంపాటు పార్లమెంటు సభ్యుడు కాకపోతే అతడి పదవి రద్దవుతుందని తెలిపే రాజ్యాంగ నిబంధన ఏది?

ఎ) 75(4) బి) 75(5) సి) 74(1) డి) 74(2)

**10.** భారత రాజకీయాల్లో భారతీయ జనతాపార్టీ మొదటిసారిగా లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ కంటే ఎక్కువ స్థానాలు సాధించిన సంవత్సరం ఏది?

ఎ) 1977 బి) 1998 సి) 1996 డి) 2015

**11.** మైనారిటీ వర్గానికి చెందిన మొదటి భారత ప్రధాని ఎవరు?

ఎ) మొరార్జీ దేశాయ్ బి) మన్మోహన్ సింగ్ సి) చరణ్ సింగ్ డి) లాల్‌బహదూర్ శాస్త్రి



R-28-9-17

**12.** ప్రధానమంత్రితో సహా కేంద్ర మంత్రివర్గంలోని సభ్యుల సంఖ్య లోక్‌సభ మొత్తం సభ్యుల్లో 15 శాతానికి మించకూడదనే నిబంధనను రాజ్యాంగంలో చేర్చిన రాజ్యాంగ సవరణ చట్టం ఏది?

ఎ) 99వ బి) 90వ సి) 91వ డి) 92వ

**13.** భారత ప్రభుత్వాధినేత అని ఎవరిని అంటారు?

ఎ) ఉపరాష్ట్రపతి బి) రాష్ట్రపతి సి) స్పీకర్ డి) ప్రధానమంత్రి

**14.** కిందివాటిలో సరికానిది ఏది?

ఎ) ప్రధానమంత్రి సలహాపై కేంద్ర మంత్రులను రాష్ట్రపతి నియమిస్తారు.

బి) కేంద్రమంత్రి వర్గంలో మంత్రులకు శాఖల కేటాయింపు ప్రధాని ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉంటుంది.

సి) కేంద్ర మంత్రివర్గంలోని మంత్రుల తొలగింపు, ఆచరణలో రాష్ట్రపతి ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉంటుంది.

డి) ప్రధాని సలహాపై మంత్రుల శాఖలను రాష్ట్రపతి మార్చగలరు.

**15.** రాజ్యాంగంలోని 78వ నిబంధన కింది ఏ అంశాలను తెలియజేస్తుంది?

ఎ) ప్రధాని, పరిపాలన, శాసన ప్రతిపాదనలకు సంబంధించి మంత్రివర్గ నిర్ణయాలను రాష్ట్రపతికి తెలియజేయాలి.

బి) మంత్రివర్గం పరిశీలించకుండా, మంత్రివర్గ సభ్యుడు ఏదైనా నిర్ణయాన్ని రాష్ట్రపతి దగ్గరకు తీసుకుని వచ్చినప్పుడు దాన్ని తిరిగి మంత్రివర్గానికి సమర్పించవలసిందిగా సూచించగలరు.

సి) ఎ, బి సరైనవి

డి) ఎ, బి సరైనవి కాదు

**16.** పార్లమెంటులో సభ్యత్వం లేకుండా ప్రధానమంత్రి అయిన మొదటి వ్యక్తి?

ఎ) పి.వి. నరసింహారావు బి) హెచ్.డి. దేవెగౌడ

సి) ఇందిరా గాంధీ డి) ఐ.కె. గుజ్రాల్

**17.** 'రైతు బాంధవుడు'గా పేరు పొందిన ప్రధాని ఎవరు?

ఎ) జవహర్‌లాల్ నెహ్రూ బి) చరణ్ సింగ్ సి) దేవెగౌడ డి) ఇందిరా గాంధీ

**18.** కిందివాటిని జతపరచండి.

| | |
|---|---|
| i) జై విజ్ఞాన్ | a) నరేంద్ర మోదీ |
| ii) జై జవాన్, జై కిసాన్ | b) రాజీవ్ గాంధీ |
| iii) బేటీబచావో, బేటీపడావో | c) లాల్‌బహదూర్‌శాస్త్రి |
| iv) బికారీ హఠావో | d) ఎ.బి. వాజ్‌పేయీ |

ఎ) i-a, ii-b, iii-d, iv-c బి) i-a, ii-b, iii-c, iv-d

సి) i-d, ii-c, iii-b, iv-a డి) i-d, ii-c, iii-a, iv-b

**19.** ఏ ప్రధానమంత్రి పదవీకాలంలో 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని ప్రారంభించారు?

ఎ) రాజీవ్ గాంధీ బి) జవహర్‌లాల్ నెహ్రూ

సి) లాల్‌బహదూర్‌శాస్త్రి డి) ఇందిరా గాంధీ

**20.** 'కేబినెట్' (Cabinet) అనే పదాన్ని రాజ్యాంగంలోని ఏ నిబంధనలో చేర్చారు?

ఎ) 356వ బి) 352వ సి) 360వ డి) రాజ్యాంగంలో చేర్చలేదు

**21.** NITI (National Institution for Transforming India) Aayog లేదా 'నీతి ఆయోగ్' ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?

ఎ) 2015, జనవరి 1 బి) 2016, జనవరి 1

సి) 2015, అక్టోబరు 2 డి) 2016, అక్టోబరు 2

**22.** నీతి ఆయోగ్ (NITI Aayog) ప్రస్తుత అధ్యక్షుడు ఎవరు?

ఎ) రాజీవ్‌కుమార్ బి) నరేంద్ర మోదీ

సి) రాజ్‌నాథ్ సింగ్ డి) అరవింద్ పనగరియా

**23.** రాష్ట్రపతి, కేంద్ర మంత్రిమండలికి మధ్య సమాచార అనుసంధాన కర్త ఎవరు?

ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి సి) లోక్‌సభ స్పీకర్ డి) ఉపరాష్ట్రపతి

**24.** ఇద్దరు ప్రధానమంత్రుల పదవీకాలంలో ఉప ప్రధానమంత్రిగా పనిచేసిందెవరు?

ఎ) ఎల్.కె. అడ్వాణీ బి) దేవీలాల్ సి) చరణ్‌సింగ్ డి) వై.వి. చవాన్

**25.** అలీనోద్యమ సమావేశాలకు అధ్యక్షత వహించిన భారత ప్రధానమంత్రి ఎవరు?

ఎ) జవహర్‌లాల్ నెహ్రూ బి) రాజీవ్ గాంధీ సి) ఇందిరా గాంధీ డి) నరేంద్ర మోదీ

**జవాబులు**

**1-బి; 2-ఎ; 3-డి; 4-డి; 5-బి; 6-డి; 7-ఎ; 8-ఎ; 9-బి; 10-సి; 11-బి; 12-సి; 13-డి; 14-సి; 15-సి; 16-ఎ; 17-బి; 18-డి; 19-డి; 20-బి; 21-ఎ; 22-బి; 23-బి; 24-బి; 25-సి.**

**రచయిత: డాక్టర్ ఎం. భాస్కర్‌రాజు**

www.eenadupratibha.net
www.eenadupratibha.net